తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
13 అక్టోబర్ 2025

# ఊరంతా బాగుండాలని ఆలోచనతో నిర్వహించేదే బొడ్రాయి పండుగ



## బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు హాజరైన మధుయాష్కీగౌడ్

**హయత్ నగర్, అక్టోబర్ 12 (జనం సాక్షి) :**

హయత్ నగర్ గ్రామం లో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో ప్రతిష్టించిన బొడ్రాయి వద్ద రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన హయత్ నగర్ గ్రామం లో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉన్నదని అన్నారు. గ్రామం లోని ప్రజలందరూ కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా కలిసి బొడ్రాయి పండుగ నిర్వహిస్తున్నారని తెలిపారు. తమ ఒక్క కుటుంబమే కాకుండా ఊరంతా బాగుండాలని మంచి ఆలోచనతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామ ఆడబిడ్డలను పిలుచుకొని బొడ్రాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

➤ మెయిన్‌లో..

# కొడంగల్ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త

## కోస్గిలో ఉచిత వినికిడి పరీక్ష వైద్య శిబిరం ఏర్పాటు



**కొడంగల్ ,అక్టోబర్ 12( జనం సాక్షి) :** కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణ కేంద్రంలోని శ్రీ హర్ష హాస్పిటల్ లో ఉచిత మెగా వినికిడి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ మెంబర్ డా. పూర్ణ చంద్ర యాదవ్ తెలిపారు. గురువారం రోజున తేదీ 16.10.2025 నాడు శ్రీ హర్ష హాస్పిటల్ లో వినికిడి లోపం ఉన్నవారికి ఉచితంగా వినికిడి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఒక రోజు ఉచిత సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.వినికిడి లోపం ఉన్నవారికి డా. ఎం.క్రిష్ణ అధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో వినికిడి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వినికిడి లోపం ఉన్న వారికి అందించే నాణ్యమైన పరికరాలపై రాయితీ సౌకర్యం కూడా లభిస్తుందని స్పష్టం చేశారు.కోస్గి మండల కేంద్రం తో పాటు కోడంగల్, తాండూర్, పరిగి,మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**కొడంగల్ ,అక్టోబర్ 12 (జనం సాక్షి ):**
కోడంగల్ లో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల పాఠశాలను లగచర్లకు తరలించవద్దని కోడంగల్ ప్రాంతానికి తీవ్రంగా నష్టం వటిల్లుతుందని కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ లక్ష్మీనారాయణ గుప్తా, కో కన్వీనర్ లు గంటి సురేష్, ఎరన్ పల్లి శ్రీనివాస్, శాంత్ కుమార్, గౌసన్, నవాజ్, రమేష్ బాబులు అన్నారు, ఆదివారం కోడంగల్ లోని రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల తరలించవద్దని వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, వ్యాపారస్తులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎరన్ పల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పాయిపల్లి లో నిర్మించ తలపెట్టిన మెడికల్ కళాశాలను, పాత కోడంగల్ లో నిర్మించ తలపెట్టిన సమీకృత గురుకులాలను లగచర్లకు ఎందుకు తరలిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు, మెడికల్ కళాశాల నిర్మాణానికి భూ సేకరణ చేసి పరిహారం అందించి సంవత్సరం నుండి మెడికల్ కళాశాల నిర్మిస్తామని ఈ ప్రాంత ప్రజలను ఆశలో పెట్టి ఇతర ప్రాంతాలకు ఎందుకు తరలిస్తున్నారో అధికారులు, ప్రభుత్వం ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడంగల్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని వేయి కనులతో ఎదురు చూస్తుంటే ఇచ్చిన వాటిని లగచర్లకు తరలించడం అన్యాయమన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతం నుండి విద్యాసంస్థలను తరలించకుండా చూడాలన్నారు, అధికార



వికేంద్రీకరణ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, మెడికల్ కళాశాల రావడంతో ఈ ప్రాంతంలో వైద్యానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే అన్ని వసతులు ఉంటాయని సంతోషపడ్డామన్నారు, మెడికల్ కళాశాల ఏర్పాటు ప్రాంత అభివృద్ధి సాధ్యమయ్యేదన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరాలోచించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కోడంగల్ అభివృద్ధి పరిరక్షణ ఐక్య కార్యాచరణ నూతన కమిటీ ఎన్నిక కన్వీనర్ గా లక్ష్మీనారాయణ గుప్తా, కో- కన్వీనర్లుగా గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, శాంత్ కుమార్, రమేష్ బాబు, ఎస్ ఎం గౌసన్, నవాజ్, వెంకట్ రామ్ రెడ్డి, అనిల్ కుమార్, అరుణ్ కుమార్, నిఖిల్, ఆమీద్, పవన్ లహూటి, అరిఫ్ తదితరులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నూతన కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాపై బాధ్యత ఉంచి కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, మెడికల్, సమీకృత గురుకులాలు స్థానికంగా ఏర్పాటు చేసేందుకు కమిటీ సహకారంతో కార్యచరణకు రుపొందిస్తామన్నారు .

# మణికొండ బీఆర్సి అపార్ట్మెంట్‌లో అగ్నిప్రమాదం



**రాజేంద్రనగర్, అక్టోబర్12(జనం సాక్షి) :**
మణికొండల మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్సి అపార్ట్మెంట్‌లో ఎలక్ట్రికల్ డక్ యూనిట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన కాలనీ వాసులు కిందకు పరుగులు తీయగా, ముగ్గురికి గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు, సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజిన్లతో చేరి మంటలను ఆర్పివేశారు. షార్ట్ సర్క్యూటే అగ్ని ప్రమాదానికి ముఖ్య కారణంగా పోలీసులు అంచనా వేశారు. ప్రమాదం జరిగిన కొన్ని నిమిషాలకే విద్యుత్ అధికారులు సరఫరాను నిలిపివేయగా, వైర్లు దగ్ధమవడంతో 19 ఫ్లోర్ల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

# సందడి సందడిగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఉపాధ్యాయులను సన్మానించి మేమెంటోలు అందజేసిన పూర్వ విద్యార్థులు
- చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు

**శామీర్ పేట్ అక్టోబర్12(జనం సాక్షి) :** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేలనం ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. 2001 - 02 విద్యా సంవత్సరం చెందిన పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్య బోధించిన గురువులను పాదాభివందనంతో పూల దండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలు బహుమతులు అందజేశారు. చిన్న నాటి మిత్రులను కలుసుకుని పాత జ్ఞాప కాలను నెమరు వేసుకున్నారు. అల్లరి చిల్లరి పనులను గుర్తు చేసుకుంటూ సంతోషంగా సందడిగా గడిపారు. ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతము పూర్వ విద్యార్థులు తాము ఏ రంగంలో



ఉన్నాము ఎవరెవరు ఏ ఉద్యోగాలు చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న నాటి మిత్రులందరికీ వద్ద కలవడంతో వారిలో ఆనందం వెల్లి విరిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో గడిపిన విద్యార్థులు ఆటలు పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయిద్దాం... పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ అక్టోబర్ 12 (జనంసాక్షి): పోలియో చుక్కలు వేయిద్దాం.పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఉప్పల్ పి హెచ్ సి లో ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ0–5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం అని పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మరియు పిహెచ్సి అధికారులు ఆశా వర్కర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో కేంద్రాలు పరిశీలిస్తూ, చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ అక్టోబర్ 12 (జనంసాక్షి): ఉప్పల్ డివిజన్ శాంతి నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన పల్స్ పోలియో పలు కాలనీ లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. 5సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండ రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. తద్వారా పోలియోను అంతమొందించి పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దామని పేర్కొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ తుమ్మల దేవి రెడ్డి ,అల్వాల భాస్కర్, కట్టపల్లి విజయ్ కుమార్ గుప్తా, జనగాం రామకృష్ణ, అలుగుల అనిల్ కుమార్, కుషాంగాల్ల సతీష్, సతీష్, మహిళ నాయకులు రూతమ్మ ,మహిళ అధ్యక్షులు రేణుక , పాల్గొన్నారు.

## ఉప్పల్ పిఎస్ పరిధి చిలకానగర్‌లో గంజాయితో దొరికిన యువకులు



ఉప్పల్ అక్టోబర్ 12 (జనంసాక్షి): ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకా నగర్ ఆదర్శనగర్ లో గంజాయి విక్రయిస్తున్న దిలీప్ కాలే (28) , తేజాస్ మంజునాథ్ (20) అనే ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 7 కిలోల 260 గ్రాముల గంజాయి, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితు లను రిమాండ్‌కు తరలిం చినట్లు పోలీసులు తెలిపారు.

## జేసీబీ యూనియన్ మండల అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్



మహేశ్వరం,అక్టోబర్ 12(జనంసాక్షి): మహేశ్వరం మండలం జేసీబీ యూనియన్ అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామానికి చెందిన తెల్గిరి శ్రీశైలం యాదవ్ ను యూనియన్ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా తెల్గిరి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ. ..మహేశ్వరం మండలంలోని జేసీబీ యజమానులందరూ యూనియన్ నిబంధనలను పాటిం చాలన్నారు.ఏదైనా సమస్యలు ఉంటే యూనియన్ దృష్టికి తీసుకురా వాల న్నారు.తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జేసీబీ యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జేసీబీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఓ చిన్న కుర్రాడి కల - 'అమ్మ నాన్న'గా మారిన ఫౌండేషన్

- ఓదార్పు కోసం ఎదురుచూసే చేతులను పట్టి నిలబెట్టాలనే తపన... ఇదే నాకు బలం
- ఇది చెప్పింది – కొడంగల్‌కు చెందిన 21 ఏళ్ల యువకుడు, ప్రవీణ్ కుమార్.
- ఓ సాధారణ కుటుంబం... అసాధారణ కల!



కొడంగల్, అక్టోబర్ 12 (జనంసాక్షి): కొడంగల్ పట్టణ కేంద్రంలో ప్రవీణ్ తండ్రి గుండప్ప చిన్నగా చాయ్ అమ్మేవారు. తల్లి నర్సమ్మ ప్రేమతో పెరిగిన ప్రవీణ్, చిన్ననాటి నుంచే ఓ మాటను మనసులో దాచుకున్నాడు – "నేను ఎదగాలి, నాకు లేని దాన్ని ఎవరికైనా ఇవ్వగలిగే స్థితికి చేరాలి."

ఒకరోజు స్కూల్‌కు వెళ్లేటప్పుడు రోడ్డు పైన చెత్త దొంగిలించే పిల్లలను చూసిన అతడి హృదయం దిగులుగా కొట్టింది. "ఇలాంటివాళ్లు చదవలేరా?" అనే సందేహం అతడిలో ఓ సంకల్పంగా మారింది.

**అక్కడి నుంచే మొదలైంది... 'అమ్మ నాన్న ఫౌండేషన్'**

తన జీతం లేకున్నా, తినడానికి తినకున్నా – ప్రవీణ్ 4 ఏళ్ల క్రితం 'అమ్మ నాన్న ఫౌండేషన్' అనే సేవా సంస్థను స్థాపించాడు. పేరులోనే ఓ కుటుంబాన్ని ఇచ్చే ఉద్దేశంతో. ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు.

**చేసిన ముఖ్యమైన సేవా కార్యక్రమాలు – కొన్ని మినీ కథలుగా:**

**విద్యా దానం:** స్లమ్ ఏరియాలో విద్యార్థులకు నోటుబుకులు, పెన్సిల్స్ ఇవ్వడం ద్వారా విద్యలో ఆసక్తి పెంచాడు. ఇద్దరు అనాథ విద్యార్థులకు పదో తరగతి వరకు ఉచితంగా చదువు అందించాడు.

**మానసిక వికలాంగుల సహాయం:** కళ్ళు లేని, నడవలేని ఇద్దరు వికలాంగులకు నెలనెలా ఆర్థిక సహాయం అందిస్తున్నాడు.

**అనాథలకు ఆశ్రయం:** దిక్కుముక్కు లేని అనాథ వృద్ధులకు కటింగ్, స్నానం, బట్టల మార్పిడి, అన్నం తినిపించి వారి ఇంటికి తీసుకెళ్లడం వరకు అన్నీ చేస్తారు.

**అనాథ శవాల అంత్యక్రియలు:** ఇంటి పేరు కూడా తెలియని శవాలకూ గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించి, మానవత్వాన్ని నిలబెట్టాడు.

**బొంతలు,పండుగ బట్టలు:** ప్రతి పండుగకు 5 పేద కుటుంబాలకు బట్టలు, శీతాకాలంలో బొంతలు పంపిణీ చేస్తారు. చలివేంద్ర కేంద్రాలు కూడా ఏర్పాటు చేశాడు.



**మతిస్థిమితం కోల్పోయినవారిని ఇంటికి చేర్చడం:** రోడ్డుపై తిరిగే మానసిక రోగులను శుభ్రపరచి, వారి ఇంటిని గుర్తించి సురక్షితంగా చేర్చడం... ఇది ఆయన ఫౌండేషన్ ప్రత్యేకత.

**చదువుకోలేకున్నవారికి విద్యా దానం:** కష్టాల్లో ఉన్న చదవాలనుకునే వారికి ఫౌండేషన్ చేతిలో ఎంత బలం ఉందో అంత సాయంగా నిలుస్తుంది.

**"మానవసేవే మాధవసేవ" అని నమ్మే హృదయం...**

ప్రవీణ్ కుమార్ చేస్తున్న పని ఒక యువకుడి ప్రయత్నం కాదు ఒక తల్లిదండ్రి ప్రేమలా, ఒక అన్న ప్రేమ లా, ఒక మానవత్వపు ముద్రలా ఉంది.

**అతడు చెబుతాడు:** "నాకు ఎవ్వరూ అనే వాళ్లకు నేను ఉన్నాను అని చెప్పే వ్యక్తిగా ఉండాల నిపిస్తుంది." మీ వంతు సహకారం...కి ఓ జీవితం మీరు చేసే చిన్న సహాయం ఎవరికో జీవితం. బట్టల రూపంలో, ఆహార రూపంలో, విద్యరూ పంలో, లేదా కాస్త ప్రేమగా. అమ్మ నాన్న ఫౌండేషన్ – కొడంగల్ అసలైన బంధాలు మనసులతో నిర్మించవచ్చు. ఇది కథ కాదు. మార్పు సృష్టించిన నిజం. ప్రవీణ్ కుమార్ కథ, మీ మద్దతుతో మరెన్నో జీవితాలకు వెలుగు పంచే ఆశతో.

## కాలనీ అభివృద్ధి పట్ల ఏకతా భావం అభినందనీయం


నిరుడు శేఖర్ ముదిరాజ్



రాజేంద్రనగర్,అక్టోబర్12(జనంసాక్షి): కాలనీ అభివృద్ధి కోసం కాలనీవాసులంతా ఏకతా భావంతో ముందుకు రావడం అభినందనీయమని బండ్లగూడ కార్పొరేషన్ బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ తెలిపారు.ఆదివారం కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆయనను కలిసి కమిటీ హాల్ నిర్మాణానికి సహకరి ంచాలని కోరారు. దీనికి స్పందించిన శేఖర్ ముదిరాజ్ రూ.1 లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాబురావు, ఉపాధ్యక్షులు లింగరాజు, గోవింద్, కృష్ణరావు, కోశాధికారి రామకృష్ణ, సభ్యులు వెంకటేశ్వర్లు, జి.రమేష్, దాల్ నాయుడు, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువులను ఆశీర్వదించిన డాక్టర్ సంపత్ కుమార్

తాండూరు అక్టోబర్ 12 (జనంసాక్షి) : నూతన వధూవరులను బీవిజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆశీర్వదించారు. ఆదివారం తాండూర్ పట్టణం వినాయక కన్వెన్షన్ హాల్లో పట్టణానికి చెందిన రఘుపతి రెడ్డి కూతురు శ్రీనితరెడ్డి(అనన్య) ఆనంద్ రెడ్డి వివాహానికి డాక్టర్ సంపత్ కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అదేవిధంగా పట్టణంలో జరిగిన పలు వివాహాది శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరుల ను ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొని ఆరగించారు. ఈ వివాహాది శుభ కార్యక్రమాల్లో నాయకులు పట్లోళ్ల నర్సింలు ,వరాల శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్, వీర రెడ్డి, కుటుంబ సభ్యులు రామ్ రెడ్డి, బల్ వంత్ రెడ్డి,తదితరులు ఉన్నారు.



## ఆరోగ్యమైన రేపటి కోసం ఈ రోజు పోలియో చుక్కలు వేయించండి

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



హయత్ నగర్, అక్టోబర్ 12 (జనంసాక్షి): మన్సూరాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం లో ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ కాస్త సమయం తీసుకొని మీ సమీప ఆరోగ్య కేంద్రాలలో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు. ఆరోగ్యమైన రేపటిని వాళ్ళకి బహుమతిగా ఇవ్వాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమం లో డాక్టర్లు, వైద్య సిబ్బంది, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ని కలిసిన ఎలిమినేడు రైతులు



ఇబ్రహీంపట్నం, క్టోబర్11(జనంసాక్షి): ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో భూములు కోల్పోయిన రైతులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలిమినేడు గ్రామంలో గత ప్రభుత్వంలో ఎవరైతే భూములు కోల్పోయారో వారికి ఇచ్చిన మాట ప్రకారం ప్లాట్లు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తొందరలో గ్రామానికే అధికారులు వచ్చి సర్వే చేసి అర్హులైన రైతులందరికీ ప్లాట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఘనంగా కాప్రా సర్కిల్ సిఐటియు మహాసభలు

- కార్మికులకు కాకుండా యజమానులకే ప్రయోజనంగా పనిచేస్తున్న ప్రభుత్వాలు..
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్

**కాప్రా, అక్టోబర్ 12 (జనంసాక్షి):** మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి 44 కార్మిక చట్టాలను 4 కోడ్స్‌గా మార్చి కార్మిక వర్గానికి అన్యాయం చేస్తోందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె.చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం కాప్రా సర్కిల్ సిఐటియు మహాసభలను కమలనగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పి.గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కార్మికుల ప్రయోజనాల కంటే యజమానుల ప్రయోజనాలను కాపాడడంలో ముందంజలో ఉన్నాయని అన్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన వివరించారు. పి.గణేష్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల చట్టాల అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం అందేలా చూడాలని డిమాండ్ చేశారు. జి. శ్రీనివాసులు




సిఐటియు పోరాట చరిత్ర, విశిష్టతను వివరించారు. బి.వి.సత్యనారాయణ కాప్రా సర్కిల్‌లోని పరిశ్రమలపై దృష్టి సారించి, సిఐటియు ను బలోపేతం చేయాలి అన్నారు.

**సీఐటీయూ కాప్రా సర్కిల్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక:** కాప్రా సర్కిల్ సీఐటీయూ కన్వీనర్ గా పి.గణేష్ సభ్యులగా కొండల్ రెడ్డి, మణికంఠ, నరసింహ, కృష్ణ, సుధాకర్, రమేష్, ఆదం, బీమా, రవీందర్ రెడ్డి, యాదగిరి, అశోక్, దుర్గయ్య, శాంత కుమారి, ఎల్లమ్మ, రామకృష్ణ, రాజిరెడ్డి, ఖాజా, మహేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్ష మాల భక్తునికి ఎంతో మోక్షం

- రంగారెడ్డి జిల్లా విశ్వకర్మ సెల్ కో కన్వీనర్. గన్నోజి భాస్కరాచారి
- శబరిమల పాదయాత్ర స్వాములకు ఘన స్వాగతం

**మొయినాబాద్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** అయ్యప్ప దీక్ష మాల ఎంతో కఠినమైనది అయినప్పటికీ భక్తునికి ముక్తి కలిగించే దీక్ష అని రంగారెడ్డి జిల్లా విశ్వకర్మ సెల్ కో కన్వీనర్. గన్నోజి భాస్కరా చారి పేర్కొన్నారు. ఆదివారం మొయినాబాద్ మండలంలోని అయ్యప్ప శబరిమల పాదయాత్ర నిర్వహిస్తున్న అల్లం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది అయ్యప్ప స్వాములు మాల ధరించి చేపట్టిన పాదయాత్రకు కొత్తూరు మండల్ శేరిగూడ భద్రాయపల్లి గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా విశ్వకర్మ సెల్ కో కన్వీనర్ గణేష్ భాస్కరా చారి భక్తులతో కలిసి పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భాస్కరా చారి మాట్లాడుతూ.. కార్తీక మాసం లో అయ్యప్ప మాల ఎంతో పవిత్రమైందని అన్నారు. ఈ మాల ధరించే భక్తులు ప్రతి సంవత్సరం లక్షల మంది హైదరాబాద్ జంట నగరాల నుంచే కాకుండా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుంచి పాదయాత్ర కాలినడకన వెళ్లడం ఎంతో అభినందనీయం అన్నారు. స్వామివారికి మొక్కుకున్న మొక్కులు కోరిన కోరికలు అయ్యప్ప స్వామి తీరుస్తాడని నమ్మకంతో భక్తులు భక్తి భావంతో మాల ధరించి పాదయాత్రగా వెళ్లడం ఎంతో శుభ పరిణామమని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి అంటేనే కలియుగ దైవంతో సమానమని పేర్కొ



న్నారు. అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమలై పోయి స్వామివారిని దర్శించుకోవడం అంటేనే భక్తుని పూర్వజన్మ సుకుతమని తెలిపారు. ఇలాంటి మాల ధరించిన వారిని భక్తులు సాయి శక్తుల వారికి కృషి చేయడం అలవాటుగా మార్చుకోవాలని పేర్కొన్నారు. ఇరుముడితో అయ్యప్ప స్వామిని దర్శించుకోవడంతో పాటు మకర సంక్రాంతి జ్యోతిని చూసి మాల ధరించిన భక్తులు ఎంతో ఆనందపరవశం అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ముదిగొండ మహేందర్ యాదవ్, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అజీజ్ నగర్ అల్లం శ్రీనివాస్ రెడ్డి, సాములు జనార్దన్ రెడ్డి, జయరాం రెడ్డి, షాబాద్ గిరి, పాల్గొన్నారు.

# బిసి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న తాండూర్ బంద్

- అమాయక ప్రజలకు ఇబ్బంది కలగకుండా శాంతియుతంగా నిర్వహిస్తాం
- అన్ని రాజకీయ పార్టీల,ప్రజా సంఘాల,కుల సంఘాల మద్దతు కోరుతాం
- వ్యాపారవేత్తలు విద్యాసంస్థ యజమానులు బంద్ కు సహకరించండి
- జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్

**తాండూరు అక్టోబర్ 12(జనంసాక్షి):** స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ఆర్డర్‌ను తీవ్రంగా ఖండిస్తూ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు ఈ నెల 18వ తేదీ (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించబడనున్నది.ఆ పిలుపులో భాగంగా తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో తాండూర్ బంద్ నిర్వహించబడు తుందని నియోజకవర్గ అధ్యక్షులు రాజ్ కుమార్ కందుకూరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై వచ్చిన కోర్టు స్టే అగ్రవర్ణాల కుట్రలో భాగమని, బీసీ సమాజ హక్కులను అణచివేయాలన్న ప్రయత్నం జరుగుతోందని అన్నారు.బీసీ హక్కుల పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొని మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.బంద్ తో




అమాయక ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా, శాంతియుతంగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. అలాగే తాండూర్ పట్టణం మొత్తం వ్యాపార, మార్కెట్ అసోసియేషన్లు, ప్రైవేట్ స్కూల్స్, రాజకీయ పార్టీల, ప్రజసంఘాల మద్దతు కోరుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ షకూర్, జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి విజయలక్ష్మి ,సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్ , పెద్దేముల్ మండల్ యూత్ ప్రెసిడెంట్ నవీన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ, నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్, ముదిరాజ్ యువజన సంఘం కార్యదర్శి రాము ముదిరాజ్, బీసీ యువ నాయకులు సురేష్, శ్రీశైలం, రాజు, దస్తప్ప , పాండు ,గిర్జాపురం రమేష్ , శీను పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుర పెంటయ్య యాదవ్



**బొంరాస్ పేట, అక్టోబర్ 12(జనంసాక్షి):** ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానమని దుద్యాల మండలం పోలేపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుర పెంటయ్య యాదవ్ అన్నారు.ఆదివారం పోలేపల్లి గ్రామ ప్రవేశ ద్వారం వద్ద తన సొంత ఖర్చులతో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని దుద్యాల ఎస్సై యాదగిరి అన్నారు. పోలేపల్లిలో పుర పెంటయ్య యాదవ్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రవి తేజ, కృష్ణ గ్రామస్తులు నర్సింలు, రాములు,సాయప్ప,అంజిలయ్య ఉన్నారు.

## ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం



**నిజాంపేట్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటంలో భాగంగా ఆదివారం సంతకాల సేకరణలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హన్మంత్ రెడ్డి దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీని అరికట్టే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన స్టాప్ ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం విస్తృత స్థాయిలో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ లో నిర్వహించిన సంతకాల సేకరణలో కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అనంతరం హనుమంతు రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఎన్నికల పారదర్శకతను స్థాపించటం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఓటు పవిత్రం ం ప్రతిస్వి ఓటరుని హక్కు రక్షించటం మన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీని యర్ కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూర్ గ్రామంలో హెచ్‌ఎండిఏ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చేవెళ్ల, అక్టోబర్ 12 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పాలనలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ఊపందుకున్నాయని ఆలూరు గ్రామం మాజీ ఎంపీటీసీ గోపులారం యాదమ్మ, మాజీ సర్పంచ్ అనంతరాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తీగ యాది రెడ్డి తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండలంలోని ఆలూరు గ్రామంలో హెచ్ఎండిఏ నిధులు రూ.10 లక్షల తో సీసీ రోడ్డు పనులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...ఆలూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా ఎమ్మెల్యే యాదయ్యతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయించడం జరుగుతు ందన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ ంలో అన్నిగ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు

- హిమాయత్ నగర్‌లో పోలియో చుక్కల కార్యక్రమం



**మొయినాబాద్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి పిల్లలను తీసుకొని అధిక సంఖ్యలో హాజరై 5 సంవత్సరాలలోపు ఉన్న తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఉదయం 7 గంటలకు ప్రారం భమైన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. చిన్నారు ల్లో పోలియో వ్యాధి నివారణకు 5 సంవత్సరాలలోపు ఉన్న వారి పిల్లలకు తప్పనిస రిగా పోలియో చుక్కలు వేయిం చాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# నూతన ఏటిఓని కలిసిన తపస్ బృందం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12 (జనంసాక్షి):** ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగంకు సెలెక్ట్ అయి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలోని ఎస్ టి ఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన నూతన ఏటి ఓ జయకృష్ణ ని తపస్ రంగారెడ్డి జిల్లా వీరపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి తపస్ డైరీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ వీరపట్నం మండల ప్రధాన కార్యదర్శి రాపోల్ ప్రవీణ్ కుమార్, మండల కోశాధికారి రాము సార్, తపస్ మండల బాధ్యులు రామ్మోహన్ సార్, సంజీవరాణి మేడం మరియు కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# పరిగి పట్టణంలో ట్రాఫిక్ సమస్య సిగ్నల్ ఏర్పాటు చేయాలని డిమాండ్

- గోర్ బంజారా హక్కుల సమితి వ్యవస్థాపకుడు వినోద్ జాదవ్



**దోమ అక్టోబర్ 12 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా వద్ద వాహనాల రద్దీ కారణంగా తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోర్ బంజారా హక్కుల సాధన సమితి వ్యవస్థాపకుడు వినోద్ జాదవ్ స్పందిస్తూ, "కొడంగల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం వెంటనే సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలి. ప్రజల భద్రత కోసం ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలి అని కోరారు.

# ఘనంగా మల్లికార్జునస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం



**బొంరాస్ పేట, అక్టోబర్ 12 (జనంసాక్షి):** దుద్యాల మండలం హకీంపేట్ గ్రామ ంలో మల్లికార్జునస్వామి వార్షికోత్సవాలలో భాగంగా ఆదివారం గ్రామానికి చెందిన ముఖ్య నాయకుడు గజ్జెల నరసింహారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన, నవగ్రహాలు, వీరభద్రేశ్వరస్వామి, రేణుకాచార్య మాతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. వార్షికోత్సవాన్ని తిలకించేందుకు బంధుమిత్రులు,తదితరులు తరలి రావడ ంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## గోపన్న బాటలో అడుగులు వేస్తాం..

# 100 వారి అడుగుజాడల్లో పయనిస్తాం



**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** కార్పొరేషన్ మాజీ చైర్మెన్, శ్రీనగర్ కాలనీ డివిజన్ ఇంచార్జిలు వాసుదేవా రెడ్డి, వెంకటేశ్వర కాలని డివిజన్ కార్పొరేటర్ మన్నె కవిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కమలాపురి కాలనీ ఫేస్-1,2 ముఖ్య నాయకుల సమావేశానికి జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్, వారి కుమారుడు వాత్సల్య నాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, జనరల్ సెక్రటరీ నర్సింగ్ దాస్, నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి, బస్వరాజు, తదితరులు పాల్గొన్నారు.



**మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మర్రి 101:** జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతని శ్రీనగర్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన నియోజక వర్గ కార్పొరేటర్లు, నాయకులు తన బృందంతో మర్యాదపూర్వకం గా కలిశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరుపై నాయకులతో కలిసివారు చర్చించారు. అంతకుముందు మాగంటి సునీత గోపినాథ్ ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అబద్ధాల కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలు ఏవి

- సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి
- కేతిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన నాయకులు యువకులు



**మొయినాబాద్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతోపాటు ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మోసం చేశారని సరదానగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నుంచి నాయకులు యువకులు దాదాపు 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సరదా నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రెడ్డి ఆధ్వర్యంలో కేతిరెడ్డిపల్లి గ్రామంలోని నాయకులు యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి విముక్తి పొంది బీఆర్ఎస్ పార్టీలో చెందడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. 10సంవత్సరాల పాటు కేసీఆర్ పాలన ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రస్తుతం రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదన్నారు. అధికారుల పాలన ఎంతో సిగ్గుచేటుగా ఉందని పేర్కొన్నారు. ఈ గ్రామానికి వెళ్లిన గుంతలు వాడిన రోడ్లు కుంటుపడిన మరుగు కాలువలు లోపించిన పారిశుధ్యం బిల్లులు రాక అధికారులు అవస్థలు పడుతున్న తరుణంలో కేతిరెడ్డిపల్లి గ్రామంలోని నాయకులు యువకులు మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడి దివాళి చెందుతున్న గ్రామపంచాయతీ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు అని ఆయన హెచ్చరించారు. ఇది తెలంగాణ రాష్ట్రం అన్ని అభివృద్ధి చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే అభివృద్ధికి గ్రామాలు దివాలు తీస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల విషయంలో చర్యలు తీసుకొని ఎంపిటిసి జడ్పిటిసి తో పాటు గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరగా నిర్వహించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన వారు సురేష్, భాస్కర్, శ్రీనివాస్, కుమార్, మహేందర్, సుమన్, వినోద్, పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు... పిఏసి చైర్మన్ అరికెపూడి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి) :** కేవలం రెండు చుక్కల పల్స్ పోలియో ద్రావణాన్ని పసిపిల్లలకు సమయానుకూలంగా అందించడం ద్వారా వారి నుండి జీవితంలో వెలుగులు నింపడం పెద్ద సమస్య కాదని రాష్ట్ర ప్రజాపతుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆఫీస్ పెట్ డివిజన్ పరిధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు పలువురు పిల్లలకు ఆయన తన చేతుల మీదుగా పోలియో చుక్కలను వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అరికెపూడి మాట్లాడుతూ .. పోలియో చుక్కలు వేయిద్దాం..పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం.. అని నినదించారు. పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్తుకిచ్చే భరోసా అని, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి చిన్నారుల జీవితాలలో వెలుగును నింపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పోలియో ఆదివారంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తంలో పోలియో చుక్కలను చిన్నారులకు వేయడం జరుగుతుందని, పోలియో రహిత దేశం, రాష్ట్రం నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నార ని అరికపూడి అన్నారు. పోలియో చుక్కలు వేయించడంద్వారా పిల్లల భవిష్యత్తు ను ఆరోగ్యకరంగా మార్చగలుగుతామని, తల్లిదండ్రులు భాద్యతతో అప్పుడే పుట్టిన పసి బిడ్డ నుంచి ఐదేళ్ల వయస్సు ఉన్న ప్రతి చిన్నారి వరకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, ఇది వ్యవస్థలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా ఆయన అభివర్ణించారు. పిల్లల భవిష్యత్ పెద్దలపైనే ఉంది కావున ఎన్ని పనులు ఉన్నాసరే తలిదండ్రులు తప్పకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని గాంధీ తెలియజేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో, వివిధ కాలనీలలోని కమ్యూనిటీ హాల్స్ పరిధిలో, ముఖ్య కూడళ్లలో, బస్సు స్టాండ్ల వద్ద, రైల్వే స్టేషన్స్ వద్ద, మొబైల్ టీమ్స్ ద్వారా పోలియో చుక్కల పంపిణి కార్యక్రమం ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలు అందరూ తప్పనిసరిగా బాధ్యతగా వ్యవహరించి పోలియో కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని అరికపూడి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, నాయకులు కావూరి అనిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో 286వ అన్నదానం

- నిరాశ్రయుల కోసం స్కై ఫౌండేషన్ సేవా కార్యక్రమం







**హైదరాబాద్, అక్టోబర్ 12 (జనంసాక్షి):** రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులను గుర్తించి, స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 286వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్ మాట్లాడుతూ, “నిరాశ్రయులకు తాత్కాలిక భోజన సేవ మాత్రమే కాకుండా, వారికి శాశ్వత ఆశ్రయం కల్పించి, జీవనోపాధి పొందేలా అవకాశాలు అందించడం సమాజం బాధ్యత” అని అన్నారు. ఇందుకోసం కుటీర పరిశ్రమలు, స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తే ‘నిరాశ్రయులులేని రాష్ట్రం’ సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని మాట్లాడుతూ.. సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, ప్రతినెలా రెండుసార్లు అన్నదాన కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నామని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సేవసభ్యులు రేవంత్, శుభం, రణధీర్ గౌడ్, కుషాల్ తదితరులు పాల్గొని సేవలు అందించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



**రాజేంద్రనగర్, అక్టోబర్ 12 (జనంసాక్షి):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డులో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోకరి సురేష్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఓం నగర్ కాలనీ అధ్యక్షులు తీగుళ్ల షాములు గౌడ్ లక్ష్మణ్, వినోద్ రెడ్డి పాల్గొన్నారు. ఖానాపూర్ గ్రామం బస్తీ దవాఖానా లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ రామేశ్వరం నరసింహ 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.

# ప్రతి గ్రామంలో సి. సి. కెమెరాలు ఏర్పాటు చేయాలి

- ప్రజా భద్రతలను బలోపేతం చేయడానికి పోలీసులు అందుబాటులో
- మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్

**నవాబుపేట్ అక్టోబర్ 12 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగే నేరాల నివారణ మరియు ప్రజా భద్రతను బలోపేతం చేయడానికి పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని మోమిన్ పేట్ సీఐ వెంకటేష్ అన్నారు. ఈ నేపథ్యంలో చిన్న, పెద్ద వ్యాపార సంస్థలు, బ్యాంకులు, పెట్రోల్ బంకులు, దుకాణాలు, విద్యాసంస్థలు , మామిడి ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార ప్రదేశాలు, వీధులు, కాలనీల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.సీసీ కెమెరాలు నేటి కాలంలో నేర నియంత్రణలో అత్యంత సమర్థమైన ఆయుధంగా మారాయి. వీటి ద్వారా నేరాలు జరిగే అవకాశం తగ్గుతుంది. నేరాలు జరిగితే, నిందితులను త్వరగా గుర్తించేందుకు సహాయపడుతుంది. ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుంది.పోలీసు విచారణలకు విలువైన ఆధారాలు లభిస్తాయి. రహదారులు, బస్తీలు, మార్కెట్లు , పబ్లిక్ ప్రదేశాల్లో చట్టశాంతి కాపాడటానికి దోహదపడతాయి. నవాబుపేట్ మండల పోలీసు అధికారులు ప్రజలకు పూర్తి సహకారం అందిస్తున్నారు. కెమెరాలు ఎక్కడ, ఎలా ఏర్పాటు చేయాలో సంబంధిత ఎస్.ఐలు, బీట్ అధికారులు ప్రజలకు మార్గదర్శకత్వం అందిస్తారు. అవసరమైతే, పోలీసు శాఖ సాంకేతిక బృందం కూడా సలహాలు ఇస్తుంది.అందువల్ల ప్రతి పౌరుడు తన ప్రాంత భద్రత కోసం ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.ప్రతి ఇంటికి కెమెరా ప్రతి వీధికి భద్రతా కవచంఅనే నినాదంతో నేరాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం. అని మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ తెలిపినారు.




# నూతన మున్సిపల్ అధ్యక్షులకు టిపిసిసి జనరల్ సెక్రటరీ పీసరి మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** నూతనంగా ఏర్పడిన అలియాబాద్, మూడు చింతలపల్లి, మున్సిపాలిటీలకు ఇటీవల అధ్యక్షుల నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షులుగా నియ మితులైన తుంకి రమేష్ , మూడు చింతలపల్లి మున్సిపల్ అధ్యక్షులుగా నియమితులైన దోసకాయల వెంకటేష్ , మర్యాదపూర్వకంగా టిపిసిసి జనరల్ సెక్రటరీ పీసరి మహిపాల్ రెడ్డి ని కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భం గా పీసరి మహిపాల్ రెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులను సన్మానించి, వారికి తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్, మూడు చింతలపల్లి ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు, చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో లయన్స్ క్లబ్ హెూప్ ఫౌండేషన్ సేవలు అద్భుతం

- ఎస్బిఐ ఏజిఎం మర్రి భాస్కర్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి) :** సామాజిక సేవలో గత పదేళ్లుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హెూప్ ఫౌండేషన్ ఎన్నో కార్యక్రమాలను నిర్వహించిందని, ఎంతోమంది అభాగ్యులకు సహాయ సహకారాలను అందించిందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మర్రి భాస్కర్ తెలియజేశారు. ఈ మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో వాలంటీర్లుగా పనిచేస్తున్న 700 వాలంటరీలకు లయన్ క్లబ్ ఆఫ్ హెూప్ , హెూప్ ఫౌండేషన్ ఉదయం టిఫిన్స్ తో పాటు మధ్యాహ్నం భోజనాలు ఏర్పా టును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయా వాలంటీర్లకు ఏజిఎం మర్రి భాస్కర్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తో కలిసి భోజనాలను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెూప్ ఫౌండేషన్ ద్వారా వాలంటీర్లకు భోజన సదుపాయాలు కల్పించడం పట్ల ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ను మర్రి భాస్కర్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి పరిధిలో 133 కేంద్రాలకు భోజనాలను అందించడంపట్ల ఆయా ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు ప్రత్యేక ధన్యవాదాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బర్క మల్లేష్ యాదవ్, మారం ప్రసాద్, సింఘదాసరి రాజశేఖర్, వడ్ల విష్ణు మూర్తి, పీటర్ పాల్గొన్నారు.



# ఈసి శేఖర్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు శేఖర్ గౌడ్‌కు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కావలి బుగ్గ రాములు, సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ లు అన్నారు. ఈ సందర్భంగా మంచాల మండలంకేంద్రంలో వారు మాట్లాడుతూ ఇబ్రహీం పట్నం నియోజకవర్గానికి చెందిన ఈసీశేఖర్ గౌడ్ (మామ) గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పదవి ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజలకుసేవ చేస్తున్న గొప్ప బీసీ నాయకుడు శేఖర్ గౌడ్ అని అన్నారు. అలాంటి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో కిందిస్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీఅధిష్టా నం స్పందిం చిఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోకాంగ్రెస్ పార్టీ లో ఒక బీసీ నాయకుడిగా మంచి పట్టున్న ఈసీ శేఖర్ గౌడ్ కు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకుడు దండు జైపాల్ రెడ్డి మంచాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి మెగావత్ జానీ నాయక్ పాల్గొన్నారు



# వధూవరులు పూజా, వేణు యాదవ్‌లను ఆశీర్వదించిన అఫ్జల్ ఖాన్

**శామీర్ పేట్ (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఆదివారం దేవర యాంజాల్ లోని ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్ కూతురు పూజా పెళ్లి విందులో పాల్గొని వధూవరులు పూజా, వేణు యాదవ్ లను ఆశీర్వదించారు . ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ వారిని కలకాలం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆశిస్సులు అందజేశారు.

# ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కల వేయించాలి

**చేవెళ్ల, అక్టోబర్ 12 (జనంసాక్షి):** ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కల వేయించాలని, పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. ఆదివారం పల్స్ పోలియో చుక్కల మందు పంపిణి కార్యక్రమాన్ని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కల మందులు వేసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు కొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కల మందులు వేయించాలని తల్లిందండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చిన్నారులకు పోలియో వ్యాధి నిర్మూలనకు కచ్చితంగా చుక్కల మందు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి,, మాజీ సర్పంచ్ శైలజాఆ గిరెడ్డి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మెడికల్ అధికారిని డా. పద్మావతి, ఏఎన్ఎమ్ స్వర్ణలత, వైద్యసిబ్బంది అంజమ్మ, విజయలక్ష్మి, సైదమ్మ, పావని, కవిత, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

